# TSKC -TASK OREINTATION (2021 - 2022)

## టీఎస్‌కెసిపై అవగాహన కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

చార్మినార్, డిసెంబరు 13 ప్రభాతవార్త : తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జి సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ సిటీ కళాశాలలోని గ్రేట్‌హాల్‌లో టీఎస్‌కెపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి రిలేషన్‌షిప్ మేనేజర్ దేవేందర్ బుక్యా మాట్లాడుతూ తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జి సెంటర్‌కు హాజరై తమ పేర్లను నమోదు చేసుకున్న విద్యార్థులకు ఎన్నో లాభాలు ఉన్నాయని తెలిపారు.టీఎస్‌కెసి గురించి ఆయన విద్యార్థులకు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.పి.బాలా భాస్కర్,టీఎస్‌కెసి కో ఆర్డినేటర్ డాక్టర్.ఎస్.ఝాన్సీ రాణి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్.జె.నీరజ,డాక్టర్.డి.నాగరాజు,డాక్టర్ వై.వాసుదేవ్‌రెడ్డి పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త

Tue, 14 December 2021
https://epaper.vaartha.com/c/64942516




## నైపుణ్యాభివృద్ధి ప్రథమ కర్తవ్యం

కళాశాల ప్రిన్సిపాల్ డా.పి బాలభాస్కర్

**దిశ, చార్మినార్ :** ప్రపంచంలోనే అత్యధిక యువజనులు, ఉత్పాదక శక్తి కలిగిన యువత ఉన్న భారతదేశంలో నైపుణ్యాభివృద్ధి ప్రథమ కర్తవ్యమని కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.బాల భాస్కర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం యువతకు అందించవలసిన వివిధ జ్ఞాన నైపుణ్యాల కోసం ఏర్పాటు చేసిన టాస్క్ విభాగం కళాశాలలో సోమ వారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. కేవలం విద్యార్హతలతో సరిపెట్టకుండా మారుతున్న సాంకేతిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు వివిధ నైపుణ్యాలను పొందటం ద్వారా భవిష్యత్తులో తమకు నచ్చిన ఉద్యోగాలను సంపాదించుకోగలుగుతారన్నారు. తగిన నైపుణ్యాలు లేని కారణంగానే అభ్యర్థులు ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకో లేకపోతున్నారని, డిగ్రీ చదువుతున్నప్పుడే నైపుణ్యాభివృద్ధికి తగిన శిక్షణ తీసుకున్నట్లైతే జాబ్ మార్కెట్ లోని అనేక ఉద్యోగాలకు అర్హులవుతారని దేవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

దిశ

Tue, 14 December 2021
https://epaper.dishadaily.com/c/6·

## యువత నైపుణ్యం పెంచుకోవాలి

చార్మినార్: ప్రపంచంలోనే అత్యధిక యువజనులు, ఉత్పాదక శక్తి కలిగిన యువత ఉన్న మన దేశంలో నైపుణ్యాభివృద్ధి ప్రథమ కర్తవ్యమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాల భాస్కర్ అన్నారు. టాస్క్ విభాగం కళాశాలలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కేవలం విద్యార్హతలతో సరిపెట్టకుండా మారుతున్న సాంకేతిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలన్నారు.

సాక్షి హైదరాబాద్

Tue, 14 December 2021
https://epaper.sakshi